అద్దాల మేడలో ఉన్నవాడు
అబద్ధం చెప్పినా నిజమే అనుకుంటారు.
కానీ... పూరి గుడిసెలో ఉన్నవాడు
నిజం చెప్పినా అబద్ధం అంటారు
ఈ జనం.
ఈ సమాజం మనిషిని నమ్మదు,
వారి వెనుక ఉన్న ఆస్తినే నమ్ముతుంది

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, 23 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 71

## ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

## - రూ.5వేల కోట్లతో పెట్టుబడి

**స్విట్జర్లాండ్:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్ సదస్సు నిర్వహించాలని కోరారు. ముఖ్య మంత్రి ప్రతిపాదనపై స్పందించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నా యని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది సమ్మర్ దావోస్ జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో మానవ వనరులు : సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యా లను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావనకు తీసుకొచ్చారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో తాము భాగస్వామ్యం పంచు కుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులు న్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక భేటీ వీటికే



మా ప్రాధాన్యత : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. స్కిల్ డెవెలప్‌మెంట్, స్పోర్ట్స్‌కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై చర్చించారు.ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకుంటున్న యూపీసీ వోల్ట్ సంస్థ ఏఐ డేటా సెంటర్ : మరోవైపు దావోస్?లో తెలంగాణకు మరో భారీ పెట్టుబడి లభించింది. కొత్తగా నిర్మించే ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పనున్నట్లు యూపీసీ వోల్ట్ సంస్థ వెల్లడించింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 100 మెగా వాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభు త్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో క్రమంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే రూ. 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికిపైగా ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్ 10 మంది మావోయిస్టుల మృతి



**రాంచీ, జనవరి 22:** దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం విధించిన గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జార్ఖండ్ సింగ్ భూమ్ జిల్లాలోని కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మరణించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్ర తరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గిపోయింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే.. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయో భారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్?ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కేంద్రం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది.ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఆపరేషన్ కగార్?ను అమలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీంతో దేశంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రాల్లో కూంబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా ఇటీవల.. ఛత్తీస్?గఢ్?లో జరిగిన వరుస ఎన్?కౌంటర్లలో వందాలది మంది మావోయిస్టులు మరణించారు. మరికొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో అగ్రనేతలు సైతం ఉండటం గమనార్హం.

## పండిన పంటకు గిట్టుబాటు

- లబ్ధి పొందిన 14.2 లక్షల మంది అన్నదాతలు
- రైతుల ఖాతాల్లోకి డబ్బులు మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన
- ధాన్యం సేకరణ సక్సెస్
- రైతులకు రూ. 18,444 కోట్ల చెల్లింపులు

**బేగంపేట:** తెలంగాణ రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను అత్యంత విజయవంతంగా పూర్తి చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. గురువారం బేగంపేటలో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో ఎదురైన అనేక ప్రతికూల పరిస్థితులు, ప్రకృతి సవాళ్లను అధిగమించి రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14.2 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందారని ఆయన వివరించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న మంత్రి.. ధాన్యం సేకరణకు సంబంధించి నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం జరగలేదని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.18,444 కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సేకరణ జరిగిన తక్కువ సమయంలోనే నగదు చెల్లింపులు పూర్తి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన కొనియాడారు. సన్న బియ్యం సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో.. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్న రకం ధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌ను కూడా విజయవంతంగా



పంపిణీ చేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పౌరసరఫరాల శాఖలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల అక్రమాలకు తావులేకుండా ధాన్యం సేకరణ పారదర్శకంగా జరిగిందని మంత్రి తెలిపారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే భరోసా కల్పించడం వల్ల రైతులు మధ్యవర్తుల బారిన పడకుండా ఆదుకోగలిగామని చెప్పారు. మిల్లర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, రవాణా, గిడ్డంగుల నిర్వహణలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులను అధికారులు ఎప్పటికప్పుడు అధిగమించారని ఆయన అభినందించారు. ముఖ్యంగా సన్న బియ్యం బోనస్ పథకం వల్ల రాష్ట్రంలో సన్న రకాల సాగు విస్తీర్ణం పెరిగిందని.. ఇది భవిష్యత్తులో తెలంగాణను 'సన్న బియ్యం భాండాగారం'గా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నైనీ కోల్ బ్లాక్ వివాదం

- టెండర్ రద్దుపై రంగంలోకి దిగిన కేంద్ర బృందం



**హైదరాబాద్** నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వివాదం కొత్త మలు పు తిరిగింది. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని నిర్ణయి ంచింది. ఈ మేరకు కేంద్రం ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు కేంద్ర బొగ్గు శాఖ అధికారు లతో కూడిన ఈ బృందం త్వరలో రాష్ట్రానికి రానుంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు త్వరలో రాష్ట్రానికి వచ్చి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దుపై విచారణ జరపనున్నారు. అసలు టెండర్ రద్దు అవ్వడానికి గల కారణా లను తెలుసుకోనున్నారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

## నైని కోల్ బ్లాక్

## టెండర్ల రద్దు అంశం




**న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 22:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యం లో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడా నికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది.ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి మూడు రోజుల సమయం ఇచ్చింది కేంద్రం. మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటు ంది.ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పం దించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విష యం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం (గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు

- ఉదయం 11 గంటలకు విచారణ



**హైదరాబాద్, జనవరి 22:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్?లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్?పీసీ 160 కింద నందినగర్?లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను అందజేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్?ను ప్రశ్నించనున్నారు.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.హరీష్ రావు రియాక్షన్.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్?ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ 270 మందికి జైలు శిక్ష




**హైదరాబాద్:** 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్?లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

## కోటప్పకొండకు 3 కోట్లతో రోడ్డు



**కోటప్పకొండ కొత్తపాలెం:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండ కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రజలకు అంకితం చేశారు. పంచాయతీరాజ్ నిధుల నుంచి రూ.3.9 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రోడ్డును మహాశివరాత్రికి ముందే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని అధికారులు తెలిపారు. 8 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి కోటప్పకొండ క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రధాన సౌకర్యంగా మారనుంది.ఈ రహదారి ప్రారంభంతో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తులకు ప్రయాణ కష్టాలు తగ్గనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్?కు తరలించడానికి సులభతరం అవుతుంది. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం పవన్ కల్యాణ్ క్షేత్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై కొంత దూరం నడిచి నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు అవసరాన్ని అసెంబ్లీ సమావేశాల్లో పవన్ దృష్టికి తీసుకురాగా, భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని పవన్ హామీ ఇచ్చిన విషయం గుర్తుచేశారు.ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ కోటప్పకొండలో చేపట్టనున్న గిరిప్రదక్షిణ మార్గం నమూనా లేఅవుట్?ను, అలాగే జింకల పార్క్ ప్రాజెక్టును కూడా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY
శుక్రవారం, 23 జనవరి 2026

## రామాయణం పేట్ మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు




రామాయంపేట మున్సిపాలిటీ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

ఈ ఆరోపణలపై నిజా నిజాలు తేల్చేందుకు జిల్లా ఆడిట్ ఆఫీసర్ ను విచారణ అధికారిక నియమించిన జిల్లా కలెక్టర్.గత రెండు సంవత్సరములు గా మున్సిపాలిటీకి సంబంధించిన పనుల ఖర్చుల వివరాలు ఆర్థిక లావాదేవీలు వాటిపై జిల్లా ఆడిట్ అధికారి ద్వారా వాస్తవ, అవాస్తవాలకు అనుగుణంగా పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా ఆదేశించారు.

## రాంపూర్ గ్రామంలో కాశబోయిన స్వామి కుటుంబానికి యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ ఆర్థిక సాయం

చేగుంట జనవరి 22 మెదక్ టుడే న్యూస్



చేగుంట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాశబోయిన స్వామి మరణించిన విషయం తెలిసి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ కాశబోయిన నాగమణి సుదర్శన్, ఉప సర్పంచ్ కాశబోయిన సిద్ధిరాములు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ అశోక్, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాశబోయిన శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశబోయిన అశోక్, యూత్ అధ్యక్షులు కాశబోయిన సుధీర్, ప్రధాన కార్యదర్శి చెంది సిద్ధిరాములు, కాశబోయిన కాశీనాథ్, కాశబోయిన తిరుపతి, బిక్షపతి, కైలాసం, కిష్టయ్య, మధు, చేగుంట మండలం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కాశబోయిన మహేష్ మరియు గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసే విధానం ప్రారంభం

- బాధితుల గౌరవానికి రక్షణ ఇంటివద్దే ఎఫ్ఐఆర్ నమోదు
- ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ నమోదు
- దేశంలోనే తొలిసారి అమలులోకి వచ్చిన నూతన విధానం
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు
- బాధితుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన కొత్త విధానాన్ని మెదక్ జిల్లాలో అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.



మెదక్ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాలికలు, మహిళలు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే సమయంలో వేధింపులకు గురవుతున్న అనేక సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో చాలా మంది బాధితులు భయంతో, మానసిక ఒత్తిడితో ఫిర్యాదు చేయలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకే పోలీస్ శాఖ ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు, బాలికలు, పిల్లలు మరియు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యే బాధితులు పోలీస్ స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటివద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం రాష్ట్ర పోలీస్ శాఖ కల్పించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తారని వివరించారు. బిఎన?స?స్ నిబంధనల ప్రకారం నేర సమాచారం అందిన వెంటనే జీరో ఎఫ?ఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాల్సి ఉంటుందని, బాధితుల గౌరవానికి భంగం కలగకుండా సేవలు అందించడమే ఈ విధాన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విధానం దేశంలోనే తొలిసారిగా అమలులోకి వస్తోందని, దీని ద్వారా బాధితులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. మహిళలు, పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, శారీరక దాడులు, ర్యాగింగ్, బాల్య వివాహాల నిషేధ చట్టం కేసులు వంటి ప్రత్యేక నేరాల్లో ఈ వ్యూహా అమలు చేస్తామని తెలిపారు. బాధితులు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే స్పందించి, పోలీసులే ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ఎఫ?ఆర్ నమోదు చేసి కాపీని బాధితులకు అందజేస్తారని చెప్పారు. అవసరమైన సాక్ష్యాల సేకరణ, వాంగ్మూలాల నమోదు కూడా అక్కడికక్కడే చేపడతామని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని నేరాలపై భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత--జీవితానికి రక్షణ: బీహెచ్ఈఎల్ డిపోలో ఘనంగా భద్రతా మాసోత్సవాలు

- ముప్పై ఏళ్లుగా ప్రమాదరహిత సేవలందించిన డ్రైవర్లకు ఘనంగా సన్మానం





రామచంద్రపురం జనవరి : 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు నియోజవర్గం పరిధిలోని రామచంద్రపురం లోని బీహెచ్?ఈఎల్ ఆర్టీసీ డిపోలో గురువారం 'రోడ్డు భద్రతా మాసోత్సవాలు' అత్యంత ఉత్సాహంగా జరిగాయి. డిపో మేనేజర్ సుధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్?ఎం శ్రీలత మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు చేయకుండా విధులు నిర్వహిస్తున్న సీనియర్ డ్రైవర్లు రన్ రావు, పి.వి. సుబ్బరాజు, ఎమ్.ఎస్. రావులను అధికారులు ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. వారిని ఆదర్శంగా తీసుకుని తోటి డ్రైవర్లు అప్రమత్తతతో పనిచేయాలని కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆర్?ఎం శ్రీలత బహుమతులు అందజేశారు: 6వ తరగతి: అలీషా పట్నాయక్ (1), ఎస్.కె. అడ్రినా ఫిర్దౌస్ (2 ), ఉమైజా అన్వర్ (3). 7వ తరగతి: ఆర్. ఇనియా (1), సావియా ఫాతిమా (2), ఎల్బినా డెబ్బర్మ (3). కార్యక్రమంలో డిప్యూటీ ఆర్?ఎం (ఓ) సరస్వతి, ఏసిపి వెంకటేష్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్, లా అండ్ ఆర్డర్ సిఐ జగన్నాథ్, పటాన్?చెరు ఏఎంవీఐ గౌతమ్ పాల్గొని రోడ్డు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. డ్రైవర్లు, మెకానికులు, సూపర్వైజర్లు మరియు డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎగిరిన డ్రోన్, పెరిగిన ఆత్మవిశ్వాసం





పటాన్ చెరు జనవరి : 22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

డ్రోన్ బూట్ క్యాంపు నాలుగో రోజు, గీతం విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీపై స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడంతో పాటు, వాటిని ఎగరవేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిపుణుల మార్గదర్శనంలో, ఏడు క్వాడ్ ఎక్స్ కాప్టర్లను విజయవంతంగా పరీక్షించారు. డ్రోన్ నిర్మాణం, పనితీరు పరీక్షల్లో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. జీపీఎస్ ఆధారిత హెక్సాకాప్టర్ ను ఎగరవేయడానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇది పరిశ్రమ స్థాయి డ్రోన్లలో ఉపయోగించే అధునాతన నావిగేషన్, విమాన స్థిరీకరణ, నియంత్రణ వ్యవస్థలను తెలుసుకునే వీలు కల్పించింది. దీనికి అదనంగా, ప్రాథమిక విమాన నియంత్రణలు, యుక్తి పద్ధతులను అర్థం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బుల్లి (నానో) డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. రోజంతా, విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీ, క్రమాంకనం, విమాన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న వైమానిక సాంకేతికతల పట్ల ఆసక్తి, సాంకేతిక ఉత్సుకత, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మొత్తంమీద, డ్రోన్ బూట్ క్యాంపు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే గాక, డ్రోన్ సాంకేతికతలో సైద్ధాంతిక జ్ఞానాన్ని, వాస్తవ-ప్రపంచ వినియోగం మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించింది.

## పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి - డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు

పఠాన్ చెరు జనవరి :22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు అధికారులను కోరారు. గురువారం ఆయన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ?ంసి) పఠాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన డిప్యూటీ కమిషనర్?తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన డిప్యూటీ కమిషనర్?తో సుదీర్ఘంగా చర్చించారు. పారిశుధ్యం: డివిజన్ల వారీగా చెత్త సేకరణను మెరుగుపరచాలని, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రోడ్లు ఉ మౌలిక సదుపాయాలు: గుంతలమయంగా మారిన అంతర్గత రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తాగునీరు: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో జిహెచ?ంసి అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, పెండింగ్?లో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు ఊరట కలిగించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ లో సాండ్ మార్కెట్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

మెదక్ పట్టణంలోనీ ఏఎంసీ మార్కెట్ యార్డులో టీజీఎండిసి ద్వారా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ నీ జిల్లా కలెక్టర్ గారు సందర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ని సద్వినియోగం చేసుకోవాలని మరియు ఇంత చౌక ధరలో బయటి మార్కెట్లో దొరకదు అని తెలియజేసినారు. అదేవిధంగా త్వరలో కమర్షియల్ మరియు లోకల్ గవర్నమెంట్ వర్క్స్ కూడా ఈ సాండ్ బజార్ నుంచి సాండ్ బుకింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేసినారు. మరియు ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు టన్నుకు 1200 రూపాయల చొప్పున సాండ్ బుక్ చేసుకోవచ్చని మరియు లోకల్ గవర్నమెంట్ వర్క్స్ కి 1600 రూపాయల చొప్పున బుక్ చేసుకోవచ్చని తెలియజేసినారు. ఇట్టి సాండ్ బుకింగ్ మొబైల్ ఫోన్ ద్వారా గాని మరియు మీ సేవా ద్వారా గాని టి జి ఎం డి సి వారి ఆన్లైన్ వెబ్సైట్ అయినా ద్వారా సులభతరంగా బుక్ చేసుకోవచ్చని తెలియజేసినారు. మరియు ఇట్టి విషయాన్ని గ్రామ కార్యదర్శులు మరియు గృహ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ లబ్ధిదారులకు విస్తృత ప్రచారము చేయవలసిందిగా ఆదేశించడం జరిగినది. ఈ సాండ్ బజార్ ఏరుపాటుతో జిల్లా లో ఇసుక అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసినట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినారు. సాండ్ బుకింగ్ కొరకు ఏదైనా సందేహాలు ఉంటే సాండ్ బజార్ టోల్ ఫ్రీ నెంబర్ 155252 లేదా 7702266718 నెంబర్ కు కాల్ చేయవచ్చు అని తెలియజేసినారు.

# రామాయంపేట్‌లో భారీ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**- 100 హెల్మెట్ల పంపిణీ, బైక్ ర్యాలీ నిర్వహణ**
**-ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**






**మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రామాయంపేట్ పట్టణంలోని స్కూల్ గ్రౌండ్‌లో 100 హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు పాల్గొని, అనంతరం స్కూల్ గ్రౌండ్ నుండి వినాయక ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రామాయంపేట్ వినాయక ఫంక్షన్ హాల్?లో స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు భారీ ఎత్తున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మెదక్ ఎమ్మెల్యే శ్రీ రోహిత్ ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సగటున దాదాపు 27 వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా, అందులో సుమారు 7500 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గత ఏడాది సుమారు 800 మంది హత్యలకు గురైతే, అదే కాలంలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 7500 మంది మరణించారని, అంటే హత్యలకన్నా పది రెట్లు ఎక్కువ మంది రోడ్లపై ప్రాణాలు కోల్పోతున్నారన్న విషయం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. 2025లో ప్రమాదాల సంఖ్య పెరిగినప్పటికీ, మృతుల్లో 80 శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం ఆందోళనకరమని, ముఖ్యంగా యుక్త వయసు యువత ఎక్కువగా ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ స్ట్రాప్ సరిగ్గా బిగించు కోవాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాం తకమని హెచ్చరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోలు నడపడం, ఓవర్‌లోడింగ్, హైబీమ్ లైట్లు వాడడం, ఎడమ వైపు నుంచి ఓవర్?టేక్ చేయడం వంటి ఉల్లంఘనలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని స్పష్టం చేశారు. అదే విధంగా, రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు వెంటనే సహాయం అందించిన వారికి ప్రభుత్వం నుండి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని, ప్రజలు ముందుకొచ్చి బాధితులను ఆదుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ ఎంఎల్? గారు మాట్లాడుతూ ప్రజలు వాహనాలు సురక్షితంగా వాహనాలు నడిపి తమ గమ్యాన్ని స్థానలను చేరుకోవాలని, దేశ వ్యాప్తంగా 4లక్షల ఆక్సిడెంట్ లు జరుగుతున్నాయాని అందులో 1లక్ష 50 వెల మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు వారి తల్లీదండ్రులు రోడ్డు నియమాలు పాటించేలా కృషి చేయాలని అన్నారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ ఇన్‌చార్జ్ సీఐ రంగా కృష్ణ, ఆర్టీఓ వెంకట స్వామి, జీఎంర్ ప్రతినిధి శ్రీమతి షాలిని, జిఎం ఆర్ మేనేజర్, ఎస్ఐ బాలరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్కు భారీ షాక్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ హరీష్ రావు సమక్షంలో బిఆర్ స్ లో చేరారు



హరీశ్ రావు అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ గోదాల జ్యోతి బొద్దుల సంతోష్ నవీన్ షఫీ రాజశేఖర్ శ్రీనివాస్ వారితోపాటు 100 మంది పైగాబి ఆర్ ఎస్ పలువురు నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు గసమక్షంలో బీఆర?స్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండవా కప్పి టిఆర?స్ పార్టీలోకి ఆహ్వానించారు







**మెదక్ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
హామీలు అమలు చేయడం చేతకాకనే. ప్రజల దృష్టి మళ్లించేందుకు నిన్న నాకు నోటీసు, నేడు కేటీఆర్ కి రేవంత్ రెడ్డి సిట్ నోటీసులు పంపిస్తున్నాడు. నువ్వు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా.. చివరి హామీ నెరవేరే వరకు నిన్ను వెంటాడుతూనే ఉంటాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు.
40 ఏళ్ల కాంగ్రెస్ మోసం చేస్తే.. మెదక్ ను జిల్లా చేసి, మెడికల్ కాలేజీ, రైలు, కలెక్టరేట్ తెచ్చింది కేసీఆర్ గారు.
గణపురం ఎండిపోయింది. పదేళ్లు నీళ్లు పారించినం.. నేడు కాంగ్రెస్ పుణ్యమా అని క్రాప్ హాలిడే వచ్చింది.
కాంగ్రెస్ కు ఓటేయడం అంటే మన మెదక్ జిల్లాను మనమే రద్దు చేసుకోవడం. దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ గారైతే..
అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్

అంతకు ముందు మంబోజి పల్లి నుండి మెదక్ సాయి బాలాజీ గార్డెన్ భారీ బైకు కార్ల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ పార్టీ ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ గారు మాట ఇచ్చి, మెదక్ ను జిల్లాగా చేసి చూపించారు. ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం.
కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా.. ఇవన్నీ బీఆర?స్ హయాంలోనే వచ్చాయి. మెదక్ కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా? కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు. కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు.
ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా?
కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. అవ్వతాతలకు రూ. 50 వేల పెన్షన్ బకాయి పడ్డారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ పడ్డారు. మొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చీరలు పంచుతుంటే మహాలక్ష్మి పైసలు ఎప్పుడు ఇస్తావ్ అని మహిళలు నిలదీశారు. ఇంకో మంత్రి వివేక్ చెన్నూరులో పర్యటిస్తుంటే ఈ రోడ్ ఎట్లుంది? వీధి దీపాలు ఇవ్వమని ప్రజలు తిరగబడ్డారు.
మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి గారి మీద మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడు ఇస్తారని మహిళలు తిరగబడ్డారు.

హైదరాబాదులో తిరుగుతున్న పొన్నం ప్రభాకర్ ను నిలదీశారు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు నాపై, కేటీఆర్ గారిపై సిట్ సిట్ నోటీసులు ఇస్తున్నారు.
కేటీఆర్ ఒకవైపు గట్టిగా నిలదీస్తున్నారు మరోవైపు నేనూ నిలదీస్తున్న. సమాధానాలు లేక సిట్ నోటీసులు పంపిస్తుంది రేవంత్ రెడ్డి సర్కారు.. ప్రశ్నిస్తున్నందుకు ప్రేమ లేఖలాగా సిట్ నోటీసులు పంపిస్తున్నాడు.. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డ నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాము.. మహాలక్ష్మి ఇచ్చేదాకా అడుగుతాం.
రైతు రుణమాఫీ అయ్యేదాకా అడుగుతం.
అవ్వాతాతలకు 4000 ఇచ్చేదాకా అడుగుతాం. తులం బంగారం ఇచ్చేదాకా అడుగుతూనే ఉంటాం.
ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీఎంబర్స్మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంటపడుతూనే ఉంటాం.
నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా, నువ్వు ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నిన్ను వదిలిపెట్టం. మెదక్ లో కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడం. మన కంటిని మనమే పొడుచుకున్నట్టు.
రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తున్నారు. మెదక్ జిల్లా జిల్లాగానే ఉండాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా రాబోయే మున్సిపాలిటీఎన్నికల్లో బీఆర?స్ ను గెలిపించాలి. కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలి. అయినా కోరారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్సీలు సేరి సుభాష్ రెడ్డి ఫరూక్ హుస్సేన్ జిల్లా పార్టీ అధ్యక్షురాలుపద్మాదేవేందర్ రెడ్డి మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ జీవన్ రావు గంగా నరేందర్ కొండను సావిత్రి సురేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు మామిళ్ల ఆంజనేయులు కో కన్వీనర్ గడ్డమీది కృష్ణ గౌడ్ సోములు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ వివిధ మండలాల అధ్యక్షులు బిఆర?స్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అనారోగ్యానికి గురైన మిత్రునికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి మిత్రులు

**మెదక్ జనవరి 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ చెందిన సాయిబాబా దేవాలయం పూజారి చాలా కాలం సేవలు చేసిన చందు అనే పంతులు రెండు కిడ్నీ పూర్తిగా పాడైపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు అనారోగ్యం వలన పురోహితం కూడా చేయలేక ఆర్థిక పరిస్థితులు కూడా చాలా కష్ట పరిస్థితులలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు చందు పూజారి పరిస్థితి తెలుసుకున్న తన చిన్ననాటి మిత్ర బృందం ఆధ్వర్యంలో నడుస్తున్న వెస్లీ చారిటీ నుండి 30 వేల రూపాయలు మరియు మరి కొంతమంది మిత్రులు దాదాపు 20వేల నిత్యవసర వస్తువులు అందించడం జరిగినది చందు పూజారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి కాబట్టి ఎవరైనా సాయిబాబా భక్త బృందం కానీ ఇంకా ఎవరైనా దాతలు కానీ ముందుకు వచ్చి చందు పూజారికి అండగా ఉండాలని వెస్లీ చారిటీ సభ్యులు



తెలిపారు ఈ సహాయం లో ప్రత్యేకతను చాటుకున్న దుబాయ్ లో నివసిస్తున్న మిత్రుడు ఫజల్ మరియు సులేమాన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ఆనంద్, చరణ్, నర్సింలు, మధు, ఉపేందర్, శ్రీనివాస్ మరియు ఇతర మిత్రులు పాల్గొన్నారు

# బీఆర్‌స్ పార్టీలోకి కాంగ్రెస్ సీనియర్ నాయకుల భారీ చేరిక - గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు





**పటాన్‌చెరు జనవరి : 22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీఆరస్ పార్టీ సిద్ధాంతాలు, కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఆ పార్టీని వీడి బీఆరస్‌లో చేరారు. ఈ రోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు సమక్షంలో వీరంతా గులాబీ కండువా కప్పుకున్నారు. గుమ్మడిధాల ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పటాన్‌చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అమీన్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, రుద్రారం మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాండు, మరియు నలగండ్ల వెంకట్ రెడ్డి తదితరులు బీఆరస్ పార్టీలో చేరారు. వీరికి హరీష్ రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆరస్ పార్టీనే ప్రజల ఆశలను నెరవేర్చగలదని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆరస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ విజయానికి కలిసికట్టుగా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ చేరికల కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆంస్ పార్టీ ఇన్?చార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీ శ్రీకాంత్ గౌడ్, బీఆరస్ సీనియర్ నాయకులు శ్రీ గోవర్ధన్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ శ్రీ తొంట అంజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు డివిజన్ నుండి జిహెచంసి సర్కిల్ కార్యాలయాన్ని వీడి తెల్లాపూర్ కార్యాలయం నుండి విధులు నిర్వహిస్తున్నందుకు నిరసనగా పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష..

**- అత్యధిక పేదలు నివసించే పటాన్ చెరు లో వారికి సత్వర సేవలు,సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా జిహెచంసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయం నుంచే జిహెచంసి అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**పటాన్ చెరు జనవరి: 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** పటాన్ చెరు జి.హెచ్.ఎం.సి సర్కిల్ కార్యాలయాన్ని పటాన్చెరు నుండి తెల్లాపూర్?కు తరలించినందుకు నిరసనగా లిపటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు గురువారం నాడు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు



పటాన్చెరులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఫ్రీడమ్ పార్క్ వద్ద,నిర్వహించిన ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష (ధర్నా కార్యక్రమం) స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో శాంతియుతంగా మరియు విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పటాన్చెరు ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో ఇక్కడ ఉంటున్న జనాభాతో పాటు దేశ నలుమూలల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన పేద ప్రజలు ఇక్కడ అధిక సంఖ్యలో జీవిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిన డి లిమిటేషన్ వల్ల అదనంగా ముత్తంగి ప్రాంతం కూడా పటాన్చెరు డివిజన్ లో కలిసి నూతన కాలనీలు,వెంచర్లతో అత్యధిక నజాభా కలిగిన డివిజన్ గా మారింది. ఇటువంటి సమయంలో పటాన్చెరు లో అద్భుతంగా నిర్మించిన జి. హెచ్.ఎం.సి కార్యాలయం ఉండడం వల్ల అధికారులు, మరియు జిహెచ?ంసి సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండేదని అన్నారు. అయితే ఇటీవల తెల్లాపూర్ లో సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించడంతో జిహెచ?ంసి అధికారులు పటాన్చెరు డివిజన్ లో ఉన్న జిహెచ?ంసి కార్యాలయం పూర్తిగా వీడి తెల్లాపూర్ కార్యాలయం నుండి నిధులు నిర్వహిస్తున్నారు. దీని వల పటాన్చెరు, జెపి కాలనీ, ముత్తంగి వార్డుల ప్రజలు ప్రతి చిన్న సమస్య పరిష్కారం కోసం తెల్లాపూర్ వరకు ప్రయాణం చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయమై జిహెచ?ంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని కలిసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయం నుండే అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా పై అధికారుకు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం కూడా పేద ప్రజలకు మేలు జరిగేందుకు ఈ విషయము చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు పటాన్చేరు ప్రజలతో కలిసి పోరాడతానని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ విటల్ రెడ్డి , పృథ్వీ రాజ్ , పటాన్చెరు డివిజన్ అధ్యక్షులు యాదవ్ , బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్ , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రవేట్ పాఠశాల యొక్క యాజమాన్యం, నాయకులు, పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలుపుతూ ఖచ్చితంగా పటాన్చెరు జిహెచ?ంసి కార్యాలయం నుండే అధికారులు సేవలు అందించాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ నిరసనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, అలాగే శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించేందుకు తోడ్పడిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
శుక్రవారం, 23 జనవరి 2026

# తమిళ హీరో విజయ్ పార్టీకి ఎన్నికల గుర్తు కేటాయించిన ఈసీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** తమిళ స్టార్ హీరో విజయ్?కు చెందిన తమిళగ వెట్రి కళగం పార్టీ(ుఎఖ)కి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల గుర్తును కేటాయించింది. గురువారం టీవీకే పార్టీకి 'విజిల్(ఈల)' గుర్తును కేటాయిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. 2026లో జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఈల గుర్తు మీద పోటీ చేయనుంది. ఈసీ తమ పార్టీకి ఈల గుర్తు కేటాయించిన నేపథ్యంలో విజయ్ అభిమానులు, టీవీకే పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జోరుగా పార్టీ కార్యకలాపాలు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా విజయ్.. టీవీకే పార్టీని అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నారు. గత మంగళవారం చెన్నైలో ఎన్నికల ప్రచార కమిటీకి సంబంధించిన మొదటి మీటింగ్ జరిగింది. సామాజిక న్యాయం, పారదర్శకతలకు పెద్ద పీట వేస్తూ టీవీకే పార్టీ మేనిఫెస్టోను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు 2026



ఏప్రిల్ నుంచి మే మధ్య కాలంలో జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇందుకోసం అన్ని పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి.ఎన్నికల ప్రణాళికల్లో భాగంగా.. ఏఐడీఎమ్?కే ఇప్పటికే ప్రచారాన్ని మొదలు పెట్టేసింది. ప్రజలపై హామీల జల్లులు కురిపిస్తోంది. టీవీకే పార్టీ పెద్ద పార్టీలతో పొత్తులే కుండానే ఎన్నికలకు వెళ్లే అవకాశం కనిపిస్తోంది. తమిళ నాడులోని అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ ఒంటరిగానే పోటీచేసే అవకాశం కనిపిస్తోంది. ఒంటరిగా పోటీచేస్తే టీవీకే ప్రభావం అంతగా ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. తొలిసారి ఒంటరిగా పోటీ చేయటం కంటే పొత్తులో ముందుకెళితేనే కలిసొచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు.

# లోయలో పడిన ఆర్మీ వాహనం 10 మంది జవాన్లు మృతి

**జమ్మూ కశ్మీర్, జనవరి 22:** జమ్మూకశ్మీర్‌లోనిదోడా సెక్టార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్లతో వెళ్తున్న ఓ ఆర్మీ వాహనం అదుపుతప్పి 200 అడుగుల లోయలో పడింది. ఈ ప్రమాదంలో 10 మంది జవాన్లు మృతిచెందారు. పలువురు తీవ్ర ంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే సైన్యం, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన ఉధంపూర్ మిలటరీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పలువురి జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తం 17 మంది సైనికులతో కూడిన ఆర్మీ వాహనం ఓ హై ఆల్టిట్యూడ్ పోస్టుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. భదేర్వా-చంబా అంతర్రాష్ట్ర రహదారి వెంబడి ఖన్నీ టాప్ దగ్గర డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం 200 అడుగల లోయలో పడినట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. గాయపడిన వారిలో పలువురు జవాన్ల పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం



ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పది మంది సైనికుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అధికారులు.. ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.లెఫ్ట్?నెంట్ గవర్నర్ సంతాపం.ఈ ప్రమాదాన్ని జమ్మూకశ్మీర్ లెఫ్ట్?నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ధ్రువీకరించారు. ఈ ప్రమాదంలో 10 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ 'ఎక్స్?' వేదికగా వెల్లడించారు. ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. 'దోడాలో జరిగిన దురదృష్టకర ఘటనలో 10 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం. మన సైనికుల అత్యుత్తమ సేవ, త్యాగాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి' అని సిన్హా పోస్ట్ చేశారు. ఈ ఘటనలో మరి కొంతమంది సైనికులు గాయపడగా.. వారిని ప్రత్యేక విమానంలో ఆస్పత్రికి తరలించారు. వీరందరికీ ఉత్తమ చికిత్స అందించాలంటూ అధికారులను ఆదేశించిన ఎల్జీ.. వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రైతుల తర్వాత ఇప్పుడు కార్మికులా రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల పొట్టకొట్టేలా వ్యవహరిస్తోందని, గతంలో రైతులపై ప్రయోగించిన అస్త్రాలనే ఇప్పుడు నిరుపేద కార్మికులపై ప్రయోగిస్తోందని లోక్?సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'జాతీయ ఉపాధి హామీ కార్మికుల సదస్సు'లో పాల్గొన్న రాహుల్, మోదీ సర్కార్ తీరును ఎండగట్టారు. గతంలో నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టినట్లే, ఇప్పుడు కొత్త చట్టంతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రైతుల్లాగే పోరాడాలినల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరా డినట్లు కార్మికులు ఉద్యమించాలని రాహుల్ గాంధీ పిలుపుని చ్చారు. "కొన్నేళ్ల క్రితం మోదీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది. అప్పుడు దేశంలోని రైతులంతా ఏకమ య్యారు. ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తెచ్చారు. దీంతో కేంద్రం దిగిరాక తప్పలేదు. ఆ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మీ



వంతు వచ్చింది. కార్మికులంతా ఏకమైతేనే ప్రభుత్వం దిగి వస్తుంది. కొత్తగా తెచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేదా కా పోరాడాలి" అని రాహుల్ పిలుపునిచ్చారు.దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని రాహుల్ విమర్శించారు. "మోదీ కోరుకుంటున్న 'భారతదేశ మోడల్' చాలా ప్రమాదక రమైనది. దేశంలోని ఆస్తులన్నీ కొద్దిమంది చేతుల్లోనే ఉండాలి. పేద ప్రజలంతా అదానీ, అంబానీలపై ఆధారపడి బతకాలి. ఇదే బీజేపీ విధానం. ఒక రాజు మాత్రమే అన్ని నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను మారుస్తు న్నారు. పేదలకు హక్కులు ఉండకూడదన్నదే వారి ఉద్దేశం" అని రాహుల్ దుయ్యబట్టారు. పంచాయతీల అధికారాలకు కత్తెరఉపాధి హామీ పథకం కాన్సెప్ట్‌ను చంపేస్తున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టం పేదలకు హక్కు కల్పించింది. ఎవరికైతే పని అవసరమో వారికి కచ్చితంగా పని దొరకాలి. ఈ పథకం అమలు బాధ్యత పంచాయతీ రాజ్ వ్యవస్థ చేతిలో ఉండేది. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఆ కాన్సెప్ట్?ను చంపేస్తోంది. కొత్త చట్టం ప్రకారం, పని ఎవరికి ఇవ్వాలి నిధులు ఎవరికి ఇవ్వాలి అనేది కేంద్రమే నిర్ణయిస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కార్మికులకు దక్కాల్సిన డబ్బును కాంట్రాక్టర్లకు, అధికారులకు మళ్లిస్తారు" అని రాహుల్ ఆరోపించారు.

# గ్రీన్‌లాండ్ తర్వాత క్యూబాపై ట్రంప్ గురి అమెరికా తదుపరి వ్యూహం ఇదేనా

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దౌత్యం రమైన వ్యూహాలతో ప్రపంచ రాజకీయాలను వణికిస్తున్నారు. వెని జులా అధ్యక్షుడు నికోలస్ మదురోను గద్దె దించి, గొప్ప విజయా న్ని సాధించినట్లు మురిసిపోతున్న ట్రంప్.. తన తదుపరి గురిని క్యూబాపై పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏడు దశాబ్దాలుగా క్యూబాను ఏలుతున్న కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని కూల్చివేసి.. అక్కడ తమకు అనుకూలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకురా వడమే లక్ష్యంగా ట్రంప్ సర్కార్ పావులు కదుపుతున్నట్లు సమా చారం.వెనిజులా మోడల్.. క్యూబాపై ప్రయోగం!వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం.. వెనిజులాలో మదురోను పట్టుకోవ డానికి అనుసరించిన 'బ్లూ ప్రింట్'నే క్యూబాలోనూ అమలు చేయాలని ట్రంప్ బృందం భావిస్తోంది. క్యూబా ప్రభుత్వ అంత ర్గత వర్గాల్లో తమకు సహకరించే ఇన్?సైడర్ కోసం అమెరికా గాలిస్తోంది. "సమయం మించిపోకముందే ఒప్పందానికి రండి.. లేదంటే భారీ మూల్యం తప్పదు" అంటూ ట్రంప్ ఇప్పటికే తన ట్రూత్ సోషల్ వేదికగా క్యూబా పాలకులకు అల్టిమేటం జారీ చేశారు.ఆర్థిక సంక్షోభంలో క్యూబా..క్యూబాకు ప్రధాన అండగా ఉన్న వెనిజులాలో ప్రభుత్వం మారడంతో.. హవానాకు అందుతున్న సబ్సిడీ చమురు నిలిచిపోయింది. దీని వల్ల క్యూబా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే స్థితికి చేరుకుంది. నిత్యావసర వస్తువు



లు, మందుల కొరతతో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ కోతలు సర్వ సాధారణం అయిపోయాయి. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని.. క్యూబా విదేశాలకు పంపే మెడికల్ మిషన్లపై ఆంక్షలు విధించడం ద్వారా ఆ దేశానికి అందే విదేశీ కరెన్సీని అడ్డుకోవాలని అమెరికా ప్లాన్ చేస్తోంది.అయితే వెనిజులా తరహాలో క్యూబాలో మార్పు తీసుకురావడం అంత సులభం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వెనిజులాలో బలమైన ప్రతిపక్షం ఉంది. కానీ క్యూబా ఒక 'సింగిల్ పార్టీ' దేశం. అక్కడ రాజకీయ వ్యతిరేకతను కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. అమెరికా ఎంత ఒత్తిడి పెంచు తున్నా.. క్యూబా ఇప్పటికీ రష్యా, ఇరాన్ వంటి దేశాలతో సన్నిహి త సంబంధాలను కొనసాగిస్తోంది. ఇలాంటి సమయంలో కమ్యూ నిస్ట్ ప్రభుత్వాన్ని అకస్మాత్తుగా తొలగిస్తే.. క్యూబాలో తీవ్రమైన అశాంతి ఏర్పడి అది అమెరికాకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది.ట్రంప్ లెగసీ.. కెన్నడీ విఫలమైన చోట! 1960లలో జాన్ ఎఫ్ కేన్నడీ వంటి నేతలు క్యూబాలో కమ్యూనిజాన్ని అంతం చేయాలని ప్రయత్నించి విఫలం అయ్యారు. ఇప్పుడు ఆ పనిని తాను పూర్తి చేయడం ద్వారా తన రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిని లిఖించుకోవాలని ట్రంప్ తహతహలాడుతున్నారు. చూడాలి మరి మున్ముందు ఏం జరగనుంది అనేది.

# భోజ్‌శాల వద్ద ప్రార్థనలపై సుప్రీం కీలక ఉత్తర్వులు

**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాం తంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకుం దుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యో దయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ కమ్యూనిటీ ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది.నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మా ల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది.భోజ్?శాల 11వ శతాబ్దం నాటి కట్టడమని, సరస్వతీ దేవి ఆలయమని హిందువుల వాదనగా



ఉంది. ముస్లింలు దీనిని కమల్ మౌలా మసీదుగా పిలుస్తుంటారు. 2003లో ఇందుకు సంబంధించి ఏఎస? ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం నమాజ్?లు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ చేసుకోవచ్చని, హిందువులు వసంత పంచమి పూజలు నిర్వహించుకోవచ్చని, ప్రతి మంగళవారం వారికి అనుమతి ఉంటుందని ఆ ఆదేశాల్లో పేర్కొంది. అయితే.. వసంత పంచమి శుక్రవారం నాడు వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేయాలనేది అందులో పేర్కొనలేదు. ఈసారి జనవరి 23న వసంత పంచమి, శు క్రవారం కలిసి రావడంతో ఇరువర్గాలు తమ మతపరమైన ప్రార్థనలు నిర్వహించుకు నేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.

# ఎర్రకోట ఉగ్రదాడి కేసులో ఉరిశిక్ష ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎర్రకోట ఉగ్రదాడి కేసులో కీలక పరిణా మం చోటుచేసుకుంది. ఆ కేసులో ముగ్గురు ఆర్మీ జవాన్ల హత్యకు పాల్పడ్డ లష్కర్-ఈ-తోయిబా ఉగ్రవాది మొహమ్మద్ ఆరిఫ్?కు విధించిన ఉరిశిక్షపై సుప్రీంకోర్టు గురువా రం నోటీసులు జారీ చేసింది. తనకు విధిం చిన శిక్షను పునఃపరిశీలించాలని కోరుతూ ఆరిఫ్ దాఖలు చేసిన పిటిషన్?ను విచారిం చేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది.సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ఆ పిటిషన్?ను విచారించింది. ఆ ధర్మాసనంలో న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, జేకే మహేశ్వరి కూడా సభ్యులుగా ఉన్నారు. ఆరిఫ్ తరపు న్యాయవాది చేసిన వాద నలు, గత తీర్పుల నేపథ్యంలో కేసును మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని కోర్టు భావిం చింది. దీంతో పిటిషన్?పై ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ స్పందించాలని ఆదేశించింది.

# కర్ణాటకలోనూ 'గవర్నర్' సీన్ రిపీట్ - 2 లైన్లు చదివి గహ్లోత్ వాకౌట్




**కర్ణాటక :** తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలో కూడా సీన్ రిపీట్ అయింది. ఆ రాష్ట్ర అసెంబ్లీలో గురువారం హైడ్రామా నెలకొంది. బడ్జెట్? సమావేశాలు సందర్భంగా శాసనసభకు వచ్చిన కర్ణాటక గవర్నర్ థావర్?చంద్ గెహ్లోత్ ప్రారంభ ప్రసంగంలోని కొన్ని భాగాలను చదివేందుకు నిరాకరించారు. కర్ణాటక ప్రభుత్వం రూపొందించిన ప్రసంగంలో ప్రతిపాదిత వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ప్రసంగం ప్రభుత్వ ప్రచారంతో సమానమని వాదించారు. ఆ తర్వాత శాసనసభ నుంచి గవర్నర్ థావర్?చంద్ గెహ్లోట్ వెళ్లిపోయారు. గవర్నర్ లేచి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్తుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ ఆయనను చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. సభలో గందరగోళం, నిరసనల మధ్య మార్షల్స్ జోక్యం చేసుకుని గెహ్లోత్?ను బయటకు తీసుకెళ్లారు.

# స్టీల్ ప్లాంట్‌లో పేలుడు ఏడుగురు సజీవ దహనం, పలువురికి గాయాలు

**రాయ్‌పూర్:** స్టీల్ ప్లాంట్‌లో పేలుడు సంభవించింది. బొగ్గు కొలిమి అకస్మాత్తుగా పేలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరి కొందరు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం బకులాహిల లోని రియల్ ఇస్పాట్ స్టీల్ ప్లాంట్‌లో దుర్ఘటన జరిగింది. బొగ్గు కొలిమి ప్రాంతం చుట్టూ కొంతమంది కార్మికులు శుభ్రపరిచే పనులు చేస్తుండగా అది పేలింది. మంటలు, దట్టంగా పొగలు చాలా దూరం వరకు కనిపించాయి.కాగా, మండుతున్న బొగ్గు, అధిక వేడిమి వల్ల సుమారు ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. పది మందికిపైగా కార్మికులకు కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు పోలీసులు, అధికారులు ఆ స్టీల్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. కోల్ ఫర్నేస్ పేలుడుపై దర్యాప్తు చేస్తున్నారు. ఆ ప్లాంట్‌లోని భద్రతా నిబంధనలను పరిశీలిస్తున్నారు.



# సహజీవనం చేస్తున్న వ్యక్తిని హత్య చేసిన ప్రియురాలు

**లక్నో:** సహజీవనం చేస్తున్న వ్యక్తిని ప్రియురాలు హత్య చేసింది. ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. పోలీసు ల దర్యాప్తులో అసలు విషయం తేలడంతో ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హరిఓం సింగ్ ఒక ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శీతల్‌తో కలిసి ఏడాదిన్నర కాలంగా సహజీవనం చేస్తున్నాడు. చాంద్‌పూర్‌లోని అద్దె ఇంటిలో వారిద్దరూ కలిసి నివసిస్తున్నారు.కాగా, తనను పెళ్లి చేసుకోమని హరిఓం సింగ్‌ను శీతల్ ఒత్తిడి చేస్తున్నది. అయితే ఆమెతో వివాహాన్ని అతడి కుటుంబ సభ్యులు వ్యతిరేకించారు. దీంతో పెళ్లి విషయంపై ఆ జంట మధ్య వివాదం నెలకొన్నది. జనవరి 15న వారిద్దరి మధ్య గొడవ జరిగింది. శీతల్? తన పేరెంట్స్ ఇంటికి వెళ్లింది. జనవరి 18న తిరిగి వచ్చింది.మరోవైపు ఆ రోజు రాత్రి హరిఓం సింగ్, శీతల్ కలిసి మద్యం సేవించారు. పెళ్లి విషయంపై వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో హరిఓం సింగ్ బెడ్ పైకి ఎక్కాడు. సీలింగ్ నుంచి వేలాడుతున్న వైర్‌ను మెడకు బిగించుకున్నాడు. ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. అయితే బెడ్? మీద ఉన్న హరిఓం కాళ్లను శీతల్ తన్నింది. అదుపుతప్పిన అతడు ఉరికి వేలాడాడు. ఊపిరి అందక మరణించాడు.అయితే శీతల్ ఆ ఇంటి నుంచి బయటకు వెళ్లింది. కొంతసేపటి తర్వాత తిరిగి వచ్చింది. హరిఓం సింగ్ ఆత్మహత్య చేసుకున్నట్లు పొరుగువారికి చెప్పింది. సీలింగ్‌కు వేలాడుతున్న అతడిని కిందకు దించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..